నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చిరుత


వాహనం ఢీకొనడంతో గాయపడ్డ చిరుత

నవతెలంగాణ-సదాశివనగర్

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చిరుత గాయపడిన ఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం దగ్గి శివారులో 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. కాగా గాయపడ్డ చిరుత యాచార, వజ్జెపల్లి అటవీ శివారులోని అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్టు సమాచారం. కాగా చిరుత సంచారం విషయం తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. దగ్గి చుట్టుపక్కల గ్రామాల రైతులు, వ్యవసాయ దారులు జాగ్రత్తగా ఉండాలని, ఎవరికైనా చిరుత కనిపించినా, సంచరించినట్టు తెలిసినా పోలీసులకు, ఫారెస్ట్ ఆఫీసర్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆర్టీసీలో వనభోజన మహోత్సవం


మహోత్సవంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్-2 డిపోలో ఉద్యోగులకు, వారి జీవిత భాగస్వాములతోపాటు వారి పిల్లలకు ఆట పాటలతో పాటు కార్తికమాస వనభోజన మహోత్సవాలు నిర్వహించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు నిజామాబాద్ ఆర్టీసి రీజనల్ మేనేజర్ టి.జ్యోత్స్న, డిప్యూటి రీజినల్ మేనేజర్ (ఎన్) వి. శంకర్, డిప్యూటి రీజినల్ మేనేజర్(ఓ) ఎన్. సరస్వతి బాహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ పద్మజా, అకౌంట్స్ ఆఫీసర్ పరమాత్మా డిపో మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


వనదర్శినిలో విద్యార్థులతో కలిసి పాల్గొన్న కలెక్టర్, అటవీ అధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-మాచారెడ్డి

ప్రతీ ఒక్కరు అటవీ ప్రాముఖ్యత తెలుసుకోవడంతో పాటు, మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా మాచారెడ్డి మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలోని "వనదర్శిని" కార్యక్రమన్ని మాచారెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు మాచారెడ్డి రేంజ్ పరిధిలోని పారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వన్ మాట్లాడుతూ అటవీ ప్రాముఖ్యత కోసం విద్యార్థి దశ నుండి తెలుసుకోవడంతో పాటు ప్రతీ విద్యార్థి ఒక్కో మొక్కను నాటి సంరక్షించుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారిణి భోగ నిఖిత మాట్లాడుతూ ఆహారపు గొలుసు సరిగా ఉండాలంటే వృక్షాలు, వన్యప్రాణి ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్ తరాల వారికి అటవీ సంపదను అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడంతో పాటు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ గోపి బాబు, మచారెడ్డి, కామారెడ్డి అటవీ అధికారులు రామకృష్ణ, దివ్య సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

మాచారెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని శిథిలావస్థలో ఉన్న భవనంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం పరిశీలించారు. ఆ భవన స్థానంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇళ్ల నిర్మించడానికి సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస రావు తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ గోపి బాబు, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు ఉన్నారు.

ఆశాలకు రూ.18 వేల
ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి

- రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయించాలి
- పెండింగ్‌లో ఉన్న సర్వే పారితోషికాలు చెల్లించాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా


కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట బైటాయించి ధర్నా చేపట్టిన ఆశాలు, సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజల ఆరోగ్య సంబంధిత సర్వేలు చేపడుతూ ఎప్పకప్పుడు బాధితులకు, గర్భిణులకు వైద్య సహాయం అందజేయడంలో కిలకంగా పని చేస్తున్న ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో నిర్వహించనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ మేరకు నిర్ణయం చేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆశాలు పెద్దఎత్తున తరలివచ్చి బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో వైద్యశాఖ కమిషన్ ఎదుట చేపట్టిన ధర్నా


ధర్నాలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

సందర్భంగా ఆశాల సమస్యలు పరిష్కరిస్తామని, ప్రత్యేకంగా కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. డైరెక్టర్ హామీ ప్రకారం ఆశాల నిరవధిక సమ్మెను విరమించినట్టు గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు కమిటీ వేసింది లేదు.. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు పరిష్కరించింది లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, ప్రస్తుతం ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలన్నారు. పండుగ సెలవులు కల్పించాలని, ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనం పాటు కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, 6 నెలల వేతనం కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి, అర్హతగల ఆశాలకు ఏఎన్ఎంగా, జీఎంగా ప్రమోషన్‌లు కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సర్వే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే రాజనర్సు, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశ్రీ, నాయకులు గంగవని, నశ్రీం, కామేశ్వరి, మమత, పద్మ శశికళ, కవిత, భాగ్యలక్ష్మి, అనిత, సావిత్రి, సుజాత, అమల, విజయ, మంజుల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

టైర్ మార్చడంలో మహిళా కండకర్టర్ చొరవ


టైర్ మార్చడంలో సాయం చేస్తున్న మహిళా కండక్టర్, ప్రయాణికులు

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్ టైర్ పంచర్ కావడంతో టైరు మార్చడంలో డ్రైవర్‌కు మహిళా కండక్టర్ సహాయపడ్డారు. ప్రయాణికులతో కలిసి ఆమె చేసిన కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి నుంచి కామారెడ్డి వస్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం టైర్ పంచర్ అయింది. డ్రైవర్ అప్రమత్తతతో బస్సును రోడ్డు పక్కన ఆపాడు. టైరు మార్చటంలో డ్రైవర్‌తో పాటు మహిళా కాంట్రాక్టర్ సిహెచ్ భారతి, విద్యార్థులు సహకరించి బస్సు టైర్‌ను మార్చారు. మహిళా కండక్టర్‌ను బస్సులో ప్రయాణికులతో పాటు స్థానికులు అభినందించారు.

కేసు వాపస్ తీసుకోకుంటే
మీ అంతుచూస్తాం!


కాకతీయ ప్రతినిధులతో మాట్లాడి అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

- కాకతీయ ప్రతినిధులు బెదిరించినట్టు బాధితుడి తండ్రి ఆరోపణ
- పరామర్శ పేరిట వచ్చి భయాందోళనకు గురి చేసినట్టు ఫిర్యాదు
- కాకతీయ ప్రతినిధులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు


పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టిన కుటుంబీకులు, బంధువులు



నవతెలంగాణ-బోధన్

'కాకతీయపై పెట్టిన కేసును వాపస్ తీసుకోండి. లేకుంటే మీ అంతుచూస్తాం' అంటూ కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధులు బెదిరించినట్టు బాధిత కుటుంబీకులు ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గత నెల 29వ తేదీన కాకతీయ హైస్కూల్లో అనుమానాస్పదంగా మృతి చెందిన బోధన్ పట్టణం ఆచన్‌పల్లికి చెందిన విద్యార్థి శివ జశ్విత్‌రెడ్డి మృతిపై బాధిత కుటుంబం నిజామాబాద్ నాలుగో టౌన్‌లో కాకతీయ విద్యా సంస్థలపై ఫిర్యాదు చేసిన విషయం విధితమే. అయితే బుధవారం కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధులు ఆచన్‌పల్లిలో గల బాధితుల నివాసానికి వచ్చి బెదిరించినట్టు బాధిత విద్యార్థి తండ్రి ఆరోపించారు. ఉదయమే ఇంటికి వచ్చిన ప్రతినిధులు కేసు విత్ డ్రా చేసుకోవాలని తమను బెదిరించా రని, కేసు ఉపసంహరించుకోకుంటే తీవ్ర పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్టు వాపో యారు. అక్కడే ఉన్న స్థానికులు సమాచారం తెలుసుకొని కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధులను ఘెరావ్ చేశారు. వారితీరుపై తీవ్రంగా మండి పడ్డారు. పోలీసులకు సమా చారం అందిం చడంతో తక్షణమే ఏఎస్ఐ గంగ ప్రసాద్ ఘటన స్థలానికి చేరుకుని వారిని ప్రశ్నిం చారు. అనంతరం సిఐ వెంకటనారాయణ చేరుకొని కాకతీయ విద్యాసంస్థల ప్రతి నిధులను అదుపులో తీసుకొని పోలీసువాహ నంలో బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

విద్యార్థి మృతి మిస్టరీ వీడక ముందే కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధులు పరామర్శ పేరుతో బోధనకు వచ్చి బెదిరించడం బోధన్ పట్టణంలో ఈ ఘటన కలకలం రేపింది. విద్యార్థులకు ఆరోగ్య రీత్యా ఏదైనా జరిగినా, విద్యార్థులకు అనారోగ్యం కలిగిన తక్షణమే స్పందించి సంబంధిత విద్య సంస్థ యాజమాన్యం చికిత్స చేయించవలసిన అవసరం ఉంటుంది. కానీ విద్యార్థి తీవ్రంగా అనారోగ్యానికి గురైన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని దాంతో తమ కుమారుడు అకారణంగా మృత్యువాత పడ్డాడని బాధిత కుటుంబీకులు రోధిస్తున్నారు. అంతేకాకుండా తమ ఇంటికి వచ్చి కేసును ఉపసంహరించుకోవాలని లేనిచో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మమ్మల్నే బెదిరించడం దుర్మార్గమైన చర్య మండిపడ్డారు. తమ కుమారుడి మృతికి కారణమైన కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం రజినికాంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.

పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబీకుల, బంధువుల నిరసన

తమ కుమారుడి మృతికి కారణమైన కాకతీయ విద్యాసంస్థలు గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం బోధన పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట బాధిత కుటుంబీకులు నిరసన చేపట్టారు. తమ ఇంటికి వచ్చి బెదిరించిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత స్థాయి న్యాయాధికారులతో పూర్తి విచారణ చేపట్టాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రామర్శించేందుకే వచ్చాం : కాకతీయ ప్రతినిధులు

ఈ విషయమై నిజామాబాద్ నుంచి వచ్చిన కాకతీయ విద్యా సంస్థలు ప్రతినిధులను వివరణ కోరగా తాము ఎవరికి బెదిరించలేదని ఈరోజు మంచి రోజు కావడంతో బాధిత కుటుంబ సభ్యులకు మానవత దృక్పథంతో పరామర్శించడానికి వచ్చామె తప్ప ఎవరిని బెదిరించలేదని వారు పేర్కొన్నారు.

కేసు నమోదు..

బాధిత కుటుంబ సభ్యులకు నిజామాబాద్ నుంచి వచ్చిన కాకతీయ విద్యాసంస్థల ప్రతినిధులు ఇంటికి వచ్చి బెదిరించిన ఘటనపై కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఆనంద్ కుమార్, సందీప్, శ్రీనివాస్, రణదీప్, సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

7న ఆటో, ట్యాక్సీ బంద్

- ఆటో క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి
- పోస్టర్‌లు ఆవిష్కరించిన సీఐటీయూ నాయకులు


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆటో, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 7న ఒక రోజు ఆటో, టాక్సీ, వ్యాన్, క్యాబ్‌లు రాష్ట్ర బందును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని సిఐటియు కార్యాలయంలో ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించి వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా, ఆటో, క్యాబ్ డ్రైవర్లు డిసెంబర్ 7 న ఒక రోజు రాష్ట్ర వ్యాపిత బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఇబ్బందులకు గురైనట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సం.రానికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించారని, అదే విధంగా ఆటో మోటార్‌ంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు అబ్దుల్ ముజీబ్ సయ్యద్ రఫీయోద్దీన్, జి కిషన్, కే ఉదయ్, పి విటల్, ఎం బాలాజీ, ఎం ప్రసాద్, ఎండి రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా విపుల్‌గౌడ్ ఎన్నిక

- ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఇర్ఫాన్



నవతెలంగాణ-కంఠేశ్వర్

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా విపుల్ గౌడ్ ఎన్నికయ్యారు. గడిచిన మూడు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో విపుల్ గౌడ్, నాగేంద్రతో పాటు మరో ముగ్గురు అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. సంబంధిత ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పూర్తి చేసి అధికారికంగా విపుల్ గౌడ్ గెలిచినట్లు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఇర్ఫాన్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల యూత్ కార్యవర్గ విజేతలను ప్రకటించారు.

మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

2024 విద్యా సంవత్సరానికి ఫాల్ సీజన్ -2024 కు గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులకు (ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బుద్ధిస్టులు, పార్శీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం (సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం) క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కె. నగేరావు, ఇంచార్జ్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రి లో 60శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు పీజీ లో 60శాతం మార్కులు వచ్చి పిహెచ్‌డి చేయాలనుకునే వారు మాత్రమే అర్హులు అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందు విద్యార్థులు ఫాల్ సీజన్ 2024 (1ఆగస్టు 2024 నుండి 31డిసెంబర్ 2024) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. అర్హతలు ఉన్న విద్యార్తులు ధృవపత్రాలతో ఆన్ లైన్ ద్వారా చేయుటకు 01.12.2024 చివరి తేదీ.31.12.2024 లోపు దరఖాస్తు చేసుకోని తేదీ.20.01.2025 లోపు దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, నిజామాబాద్, ఫోన్ నెం 9700351786 కు సంప్రదించాలని కోరారు. దరఖాస్తులు ఆన్ లైన్ చేయుటకు వెబ్ సైట్ www.telanganaepass.cgg.gov.in సంప్రదించాలని తెలిపారు.

సరుకుల నాణ్యత పరిశీలించాలి

- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్


వంటశాలను పరిశీలించి సూచనలిస్తున్న కలెక్టర్


నవతెలంగాణ-ఆర్మూర్

భోజనం వండడానికి ముందే ప్రతి రోజు సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. మండలంలోని పిప్రి సమీపంలోని వేల్పూర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న గురుకులాలను వేర్వేరుగా సందర్శించి వసతి సదుపాయాలు పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు.

విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారంగానే ఉన్నాయా అని తనిఖీ చేశారు. ఆర్మూర్ ఎంఎల్ఎస్ పాయింట్ నుండి సరఫరా అవుతున్న సన్నబియ్యం నాణ్యతలో ఏమైనా తేడా ఉంటోందా అని మెస్ ఇంచార్జ్ లను ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు లేవని, నాణ్యమైన బియ్యం, ఇతర సరుకులు సరఫరా చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆహార పదార్థాలను స్టీల్ డబ్బాలలో భద్రపర్చి, వాటిపై తప్పనిసరిగా మూతలు బిగించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఉదయం, సాయంత్రం సమయాలలో అల్పాహారం, స్నాక్స్ అందించాలని సూచించారు. విజయ డైరీ పాలను వినియోగించాలని, రాత్రి సమయంలో ఏ.ఎన్.ఎం, వాచ్ మెన్ తో పాటు పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వసతి గృహంలోనే బస చేయాలన్నారు. నీటి సంపు, వాటర్ ట్యాంక్ లను పరిశీలించి, మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అవుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, రెండు గురుకులాల్లోనూ ఆర్.ఓ వాటర్ ప్లాంట్లు లేవని నిర్వాహకులు తెలుపగా, వాటిని ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ తహశీల్దార్ గజానన్, గురుకుల పాఠశాలల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సహాయం అందేలా చూస్తాం

- దగ్ధమైన ఇండ్లను పరిశీలించిన అదికారులు


వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-మెండోరా

మెండోరా మండల కేంద్రంలో షార్ట్ సర్క్యూట్‌తో నాలుగు ఇండ్లల్లో మంటలు వ్యాపించి దగ్ధమైన విషయం విధితమే. సకాలంలో ఫైర్‌ఇంజిన్‌లు రాకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. కాగా ఘటనా స్థలాలను స్థానిక రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. కాగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాలిపోయిన గృహాలను పరిశీలించి వద్ద పంచనామా నిర్వహించి ప్రభుత్వం నుండి బాధిత కుటుంబాలకు సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. తక్షణ సహాయం కింద ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున పిడిఎస్ బియ్యాన్ని అందించారు. ఆర్ఐ వేణుగోపాల్, వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

జాతీయ సాధన సర్వే పరీక్ష

నవతెలంగాణ-బాల్కొండ

అభ్యసన సామర్థ్యాలు అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ సాధన సర్వే (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పరీక్ష నిర్వహించినట్టు మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు, సెయింట్ ఈఏఎస్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు 3 వ, 6 వ ఆరవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షల ద్వారా జాతీయస్థాయిలో 3, 6, 9 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సర్వే చేయనున్నారు. మూడో తరగతి గణితం, ఈవీఎస్, ఆంగ్లం, తెలుగు, 6 వతరగతి విద్యార్థులకు గణితం, ఆంగ్లం, ఈవీఎస్, తెలుగు, 9వ తరగతి విద్యార్థులకు సామాన్య, సాంఘిక, తెలుగు, గణితం, ఆంగ్లం సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహించినట్టు ఎం ఈ ఓ బట్టు రాజేశ్వర్ తెలియజేశారు. పరీక్ష సెంటర్లను మండల విద్యాశాఖ అధికారి సందర్శించారు. ఈ పరీక్షల నిర్వహణకు అబ్జర్వర్లు ముగ్గురు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ మాలెం సాయన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులకు వినతి

నవతెలంగాణ-ముప్కాల్



వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

స్థానిక గ్రామ సమస్యలపై ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి సభ్యులు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరేష్ ఆనంద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ సమస్యలను అధికారులకు వివరించారు. మండల కేంద్రంలో విధిదీపాలు, మురుగు కాలువలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' ప్రధాన కార్యదర్శి సంజీవ్ థామస్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన అంబులెన్స్ డ్రైవర్‌కు జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన అంబులెన్స్ డ్రైవర్‌కు జైలు శిక్ష పడిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి బుధవారం ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 2న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ సిబ్బంది నిఖిల్ సాయి చౌరస్తా లో వాహన తనిఖీ లు నిర్వహించారు. అంబులెన్స్ డ్రైవర్ మొహమ్మద్ ఇసాక్ తాగినమత్తులో డ్రైవింగ్ చేస్తూ పట్టు పట్టుబడ్డాడు. వెంటనే బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేయగా ఆయన తాగినట్లు నిర్ధారణ కాగా వెంటనే ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సిబ్బంది ఆయన్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి ఆ అంబులెన్స్‌ని సీజ్ చేశారు. డ్రైవర్‌ను బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మేజిస్ట్రేట్ అహ్మద్ మోయిద్దీన్ అంబులెన్స్ డ్రైవర్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. మిగతా 14 మంది తాగి నడిపిన వ్యక్తులకు 38వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలియజేశారు.

వ్యక్తికి ఏడు రోజుల జైలు

- మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన కేసులో తీర్పు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తికి మద్యం సేవించి న్యూసెన్స్ చేసినందుకు ఏడు రోజుల జైలు శిక్ష పడిందని నాల్గవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని 4 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గాంకు చెందిన సంఘీ శ్రీధర్ 25 అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుంచి మద్యం తాగి చుట్టుపక్కల వారికి, వారి కుటుంబ సభ్యులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ న్యూసెన్స్ చేస్తున్న శ్రీధర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా విచారించిన 2వ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీధర్ అను వ్యక్తికి ఏడూ రోజుల జైలు శిక్ష విధించారు.

ఇండ్ల పట్టాలు ఇవ్వండి

- తెలంగాణ రైతుకూలీ సంఘం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇండ్ల పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం అధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు నాలుగో డివిజన్ మాధవ నగర్ (నర్సన్న కాలనీ) వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. 25 సంవత్సరాల నుండి అధికారులకు ప్రజాప్రతినిధులకు వేడుకుంటున్నారని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బామండ్ల రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తుల మారుతి, పల్లె మల్లేష్, నర్సింలు గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవికుమార్ చేతులమీదుగా యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. పాలకవర్గాలు ప్రభుత్వ విద్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థలను ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్సిటీల వరకు కార్పొరేట్ తబేదారుల చేతుల్లో పెడుతున్నారని అన్నారు. విద్యను క్రమక్రమంగా కేంద్రం చేతిలోకి తీసుకొని అఖిలభారత స్థాయిలో కామన్ ఎంట్రెన్స్ టెస్టులు పెడుతున్నారన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ అఖిల భారత మహాసభలు ఈ నెల (డిసెంబర్) 14,15 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లోవిద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూనే, ఉజ్వల భవిష్యత్తుకై కష్టపడి చదువుకోవాలని సూచించారని అన్నారు.. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణు, బాపురావు, నగర నాయకులు పవన్, నిఖిల్, వరదరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేన, ప్రతిభ కనబరచిన వ్యక్తుల, సంస్థల నుండి నామినేషన్ల స్వీకరణ

- నేడు చివరి తేదీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్రిస్మస్ పండుగ 2024 సందర్భంగా జరుప బోయే క్రిస్మస్ సంబరాలలో భాగంగా వివిధ రంగాలైన సామాజిక రంగం, విద్య రంగం, వైద్య రంగం, సాహిత్యం, కళా రంగం, క్రీడా రంగాలలో ఉత్తమ సేవ/ ప్రతిభ కనబరచిన, ప్రతిభ వంతులైన క్రైస్తవ వ్యక్తులను, సంస్థలను తెలంగాణ ప్రభుత్వం సత్కరించుటకు నిర్ధియించిందని జిల్లామైనారిటీ సంక్షేమ అధికారి(ఎఫ్ ఎ సి) కార్యలయం నుండి బుధవారం ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనరిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ వారు తెలిపిన రంగాలలో 30 సంవత్సరాలు పైబడి ఉత్తమ సేన, ప్రతిభ కనబరచిన వ్యక్తులు,సంస్థల నుండి నామినేషన్లను స్వీకరిస్తుదని పేర్కొన్నారు. నామినేషన్ ఫారాలు మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనరిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ నందు గల కార్యాలయం నుండి వ్యక్తిగతంగా గాని లేదా www.tscmfc.in వెబ్ సైట్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. . పూర్తి చేసిన పామినేషన్లను నిజామాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో ఈనెల 5 వరకు పంపించాలని, ఇతర వివరాలకు 040-23391067 నెంబరుకు సంప్రదించాలని పేర్కొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకటరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ లో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ ఎల్ రాజా వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ఎవరినైనా మానసికంగా, శారీరకంగా భయభ్రాంతులకు గురి చేస్తే 1997 యాంటీ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం శిక్షకు గురైతే భవిష్యత్తులో పాస్ పోర్ట్, వీసాలకు అనుమతులు రావని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరతి అధ్యక్షత వహించగా ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, డాక్టర్ రవీందర్ రెడ్డి, డిచ్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. మల్లేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ.. ప్రతిఒక్కరి బాధ్యత

- విద్యార్థులకు అవగాహన కల్పించిన అటవీ అధికారులు
- ప్రజాపాలనలో భాగంగా వనదర్శిని



డిచ్‌పల్లి : మాట్లాడుతున్న ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవిమోహన్‌భట్



కమ్మర్‌పల్లి

నవతెలంగాణ-విలేకరులు

మోపాల్ :ప్రజాపాలనలో భాగంగా మంచిప్ప గ్రామంలో గల పాఠశాల విద్యార్థులతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాధిక ఆధ్వర్యంలో వన దర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఫారెస్ట్‌లోకి తీసుకెళ్లి వివిధ రకాల చెట్లను వాటి ఉపయోగం చెట్లను పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యానికి, వన్య మృగాలను కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. వన్యమృగ సంరక్షణ చట్టం గురించి అవగాహన కలిగించారు అడవి ప్రాంతంలో వన్య మృగాలను సంరక్షించడానికి నిర్మించిన చెక్ డ్యామ్‌లను, భూగర్భ జలాలను పెంచడానికి నిర్మించిన కుంటల గురించి తెలిపారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకటరామ్, ఉపాధ్యాయులు సాయిలు, దేవేందర్, జై భారత్ యూత్ అధ్యక్షులు సాయిరాం, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయికుమార్, బీట్ ఆఫీసర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ మెంబర్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు అనంతరం విద్యార్థులకు వన్య మృగాల సంరక్షణ పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కంఠేశ్వర్ :ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర మండల రేంజ్ తరఫున సారంగపూర్ అర్బన్‌పార్క్ సెయింట్ జేవియర్స్ పాఠశాల విద్యార్థులకు అడవిలో చెట్లు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో ఆఫీసర్ సంజయ్‌గౌడ్, సెక్షన్ ఆఫీసర్ గఫూర్, సాయికృష్ణ, ప్రతాప్, బీట్‌ఆఫీసర్లు రాజేందర్, నవీన్ సుధీర్, సెయింట్ జేవియర్స్ పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:వన్యప్రాణులను సంక్షించడం ప్రతి ఒకరి భాధ్యత అని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. బుదవారం ఇందల్ వాయి ఆటవీశాఖ ఆద్వర్యంలో వనదర్శిని కార్యక్రమం ఇందల్ వాయి రేంజ్ పరిధిలోని ఇందల్ వాయి సెక్షన్, గన్నారం బీట్ పరిధిలో 'జ్ఞాన వాగ్దాని విద్యాలయం, పాఠశాల విద్యార్థులను వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఫారెస్ట్‌లోని మొక్కలు, జంతువుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి రవి మోహన్ భట్, తహసీల్దార్ వెంకట్రావు మాట్లాడుతూ... అటవీ రక్షణ దానిప్రాధాన్యత తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు చేపడుతున్న చర్యలను వివరిస్తూ అడవుల్లో నిప్పు పడకుండా చేపట్టే చర్యలను వివరించారు. అంతకుముందు అటవీశాఖ ఆధ్వర్యంలో డిస్ప్లే ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారులు అతీఫ్ భాస్కర్, బీట్ అధికారులు రాకేష్, ప్రవీణ్, పోశన్న, ఉదయ్, సందీప్, అర్చన, ప్రశాంత్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి :ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్ పల్లి అటవీ రేంజ్ పరిధిలోని కమ్మర్ పల్లి బీట్‌లో స్థానిక శ్రీ విద్యా సాయి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అటవీ రేంజ్ అధికారి రవీందర్ అటవిలో చెట్లు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల జరిగే అనర్థాల గురించి తెలిపారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలతో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు ఏ. శ్రీనివాస్, మహేందర్, సెక్షన్ అధికారులు బాపూరావు, భూమయ్య బీట్ అధికారులు పాల్గొన్నారు.

మాక్లూర్ :మండలంలోని చిన్నాపూర్, మామిడిపల్లి గ్రామాల శివారులో గల అరణ్య అర్బన్ పార్క్ లో చిన్నపూర్, మామిడిపల్లి విద్యార్థులకు ఆర్మూర్ రేంజ్ ఆధ్వర్యంలో అడవి, వన్యప్రాణుల సంరక్షణపై ఆర్మూర్ రేంజ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వన్యప్రాణులను, అడవులను, మొక్కలను, పక్షులను చెట్లను ఏ విధంగా నష్టపోతున్నామో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో డిఎఫ్ఓ వికాస్ మీనా, ఎఫ్ డిఓ భవాని శంకర్, డిప్యూటీ ఆర్ వో ఎస్ అశోక్, ప్రధానోపాధ్యాయులు బాబు, రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు, అటవీ అధికారులు పాల్గొన్నారు.

సిరికొండ: అడవిలోని చెట్లను నరకడం అటవీ చట్ట ప్రకారం నేరం అని సిరికొండ రేంజ్ అధికారి బి. రవీందర్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన సందర్భంగా సిరికొండ రేంజ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అటవీ అధికారులు అన్నారు. బుధవారం మండల అటవీ రేంజ్ పరిధిలో లొంకతాండ లో అడవుల సంరక్షణ, అడవికి నిప్పుపై నివారణ చర్యల గురించి సత్యశోధక్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సిరికొండ ఇంచార్జ్ రేంజ్ అధికారి బి రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అడవులను సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువు అందించవచ్చని, అడవులను సంరక్షించడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. అడవికి నిప్పు పెడితే వన్యప్రాణులు అగ్ని ప్రమాదాలకు గురవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉప అటవీ క్షేత్రాధికారి గంగారం, సెక్షన్ అధికారులు సాయికిరణ్, లచ్చయ్య, రేంజ్ బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్లకు స్థలాను సర్వేచేయాలి

- పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి
- ఎంపీడీవో
- గ్రామాల్లో పనులపై అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు సిబ్బందితో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి, ఏఎస్ఓ, ఈజీఎస్ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల స్థితిగతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల విషయమై గుర్తించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ, మండల స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. సీఎం కప్ పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని క్రీడలు విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 6లోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు సర్వేను పూర్తి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను, సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం విషయంలో అలసత్వానికి ఆస్కారం ఉండొద్దని, ఎప్పటికప్పుడు మురికి కాలువల శుభ్రం చేయించాలన్నారు. వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి సదానంద్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిఫ్ (అనస్థీషియా) భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

బోధన్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న (1) సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిఫ్ (అనస్థీషియా) పోస్టును కాంట్రాక్ట్ విధానంలో భర్తీ చేయడానికి ఈనెల 6న అదనపు కలెక్టర్ కార్యాలయం (డిఓసి) నిజామాబాద్‌లో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సూపరింటెండెంట్ డిస్టిక్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్, నిజామాబాద్ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన బుధవారం విడుదల చేశారు. అనుభవంగల ఎండిడిప అనస్థీషియా వైద్యులు తమ దరఖాస్తులను, విద్యా సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 5వరకు డిసిహెచ్ఎస్. (సూపరింటెండెంట్ డిస్టిక్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ నిజామాబాద్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువ పాత్రలతో అదనపు కలెక్టర్ నిజామాబాద్ ఛాంబర్‌లోఈనెల 6న హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి

- పీఓడబ్ల్యు, పీవైఎల్
- ధర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో సర్వే

నవతెలంగాణ-ధర్పల్లి

ప్రభుత్వ ఆసుపత్రులను భలోపేతం చేయాలని, బడ్జెట్‌లో నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి . గోదావరి, డివిజన్ అధ్యక్షురాలు పి . రమ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అనిస్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ ధవాఖానాలో వసతులు, వైద్యం, రోగుల పరిస్థితులపై సర్వే లో భాగంగా ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వి. గోదావరి, పి.రమ, జిల్లా అధ్యక్షులు అనిస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తుందని అన్నారు. డాక్టర్స్ ఇతర పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడం



మాట్లాడుతున్న నాయకులు

లేదని అన్నారు. దీని వల్ల రోగులకు సరియైన వైద్యసేవలు అందడం లేదు అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, మందులు లేక ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల మొగ్గుచూపడం లేదని తెలిపారు. ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలకు నిలయంగా మారిందని, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది బాధ్యత రహితంగా ఉండడం కనిపించిందని అన్నారు. నీటివసతి లేదని రోగులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు అన్నారు. రోగులకు సరియైన మందులు అందడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు వైద్యం అందేలాగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు దామోదర్, బాబన్న, సాయిరెడ్డి, పీఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెవ్వ, భీంగల్ ఏరియా అధ్యక్షులు మానస, ప్రధానకార్యదర్శి పుష్పలత, జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై చార్జ్‌షీట్ విడుదల



ఛార్జ్‌షీట్ విడుదల చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పైన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చార్జిషీట్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు అని చెప్పి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రజల్లో మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారెంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను వంచించిందని అన్నారు. జక్రాన్‌పల్లిలో ఎయిర్ పోర్టు నిర్మాణం కసరత్తు ఎందుకు మొదలుపెట్టడం లేదని ప్రశ్నించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, నిజాం సాగర్ షుగర్ ఫ్యాక్టరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తామని నేటికీ ప్రస్తావన లేదని తెలిపారు. జిల్లాలో 2లక్షల 75వేల మంది రైతులు ఉండగా కేవలం 70 వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సన్నధాన్యంతోపాటు అన్ని రకాల ధాన్యాలకు కూడా 500 రూపాయల బోనస్ కొంతమంది రైతులకు మాత్రమే వేశారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డే మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, గద్దె భూమన్న, ఇప్పాకాయల కిషోర్, బద్దం కిషన్, స్వామి యాదవ్, పద్మ రెడ్డి, కొండ అశన్న, పుట్ట విరెంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు విజయవంతంగా అమలు చేస్తున్నాం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయవత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు, రైతులు సహకరించాలని పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్, కపిల్, చేని నాగేష్, చాట్ల నరేష్, అక్బర్, జక్కరాజ లింగం, బూపి, పురుషోత్తం, లక్ష్మీనారాయణ, మస్రాత్, హనుమంతు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి మాట తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం 500 కే



మండలకేంద్రంలో..

సిలిండర్, గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, రెండు లక్షల రుణమాఫీ, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తింపు, 50 వేల పైగా ఉద్యోగాలు హామీలు అమలుచేస్తుంద న్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, యూనుస్, శ్రీనివాస్, సతీష్, విక్కీ, సన్నీ, వినేష్,సంతోష్ గౌడ్, అన్వర్, పద్మారావు, నిజ్జు, షేరు, ఇలియాస్, వహాబ్, రియాజుద్దీన్, మజారోద్దీన్, తౌట్ గంగాధర్, మహేష్, నవీన్,నిహారుద్దీన్, సల్లనర్సయ్య, గంగాధర్, సాయన్న ఇంతాజ్ ఉద్దీన్, రమేష్, బాల్కొండ గ్రామ మహిళలు, రైతులు పాల్గొన్నారు.



కిసాన్‌నగర్‌లో..

ఆటోల బంద్‌ను విజయవంతం చేయండి

- ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ డ్రైవర్స్ యూనియన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ (ఐఎఫ్ టియు) నాయకులు శివకుమార్ తెలిపారు. బంద్ విజయవంతం చేయాని బుధవారం నిజామాబాద్ నగరంలో గల పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి, ఆటో యూనియన్ నాయకుడు ఎం శివకుమార్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి 15వేల రూపాయలు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో ఆటో డ్రైవర్ల గిరాకీ దెబ్బతిందని అన్నారు. ఆంక్షలు పెట్టి ఆటో డ్రైవర్లను ఆర్టిఏ వారు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని చేపట్టే రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్లను, ఓనర్లను కోరారు. కార్యక్రమంలో సాయికుమార్, ప్రసాదు, షబ్బీర్, ఇర్ఫాన్, సలీం, గంగా ప్రసాద్, మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జైతాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-ఎడపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన వారోత్సవల్లో భాగంగా జైతాపూర్ గ్రామంలో పశువైద్యశాల ఆధ్వర్యంలో పశువైద్యులు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 53 పశువులకు ఉచితంగా గర్భ కోశ వ్యాధులకు, పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాడి రైతులు అధిక లాభాలు పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. శిబిరంలో సిబ్బంది మహేందర్, సుశాంత్, నాగభూషణం, పోశెట్టి, ఖాసిఫ్, పాడి రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

యువ వికాసానికి తరలిన కొత్త ఉద్యోగులు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా 4వ రోజు "యువవికాసం" సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా నుంచి పెద్దపల్లికి బయలుదేరుతున్న బస్సులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో రంగనాథ్‌రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఊపుతున్న కలెక్టర్

పేదలకు అండగా ప్రభుత్వం

- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు
- సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు తెలిపారు. బుధవారం జుక్కల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మండలంలోని పలు గ్రామాల లబ్దిదారులకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి, డబుల్ బెడ్‌రూమ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జుక్కల్ మండలానికి చెందిన పలువురు పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందారని, వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన చెక్కులు, అలాగే డబుల్ బెడ్రూం ఇండ్ల చెక్కులు అందజేసినట్టు వివరించారు. ప్రజా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్‌లో కొత్త రికార్డు సృష్టించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాదిలోనే 8 వందల 30 కోట్ల సాయం అందించామని వివరించారు. అనంతరం జుక్కల్ మండలం మిషన్ కల్లాలి గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వాతావరణంలో మార్పు

- చీడపురుగుల బెడద అధికమవుతుందని రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-మద్నూర్

నాలుగైదు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో పంటలకు చీడపురుగుల బెడద అధికమవుతున్నట్లు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మద్నూర్ ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల పరిధిలో అత్యధికంగా శనగ పంటను రైతులు సాగుచేశారు. దీంతో పాటు కంది పంటనూ ఈ ఏడాది అత్యధికంగా వేశారు. ఈ రెండు పంటలకు వాతావరణ మార్పుతో చీడపురుగుల బెడద అధికమవుతుందని ఇలాంటి వాతావరణం పంటలకు దెబ్బతీస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యవసాయ అధికారులు అంచనాల ప్రకారం ఉమ్మడి మద్నూర్ మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల పరిధిలో శనగ పంట 23 వేల ఎకరాలపైనే, కంది పంట 5000 ఎకరాల వరకు సాగైనట్టు తెలుస్తోంది. గత నాలుగైదు రోజులుగా ఆకాశం మేఘావృత్తమై ఉండటం, అక్కడక్కడ చిరుజల్లులు కురవడంతో ఇలాంటి వాతావరణం పంటలను దెబ్బతీస్తుందని రైతులు అంటున్నారు. వాటిని నివారించేందుకు గానూ వ్యవసాయాధికారులు రైతులకు సలహాలు, సూచనలు అందించాలని ఇరు మండలాల రైతులు కోరుతున్నారు.


మద్నూర్ మండలంలో సాగవుతున్న శనగ పంట

7న మద్నూర్ మండలానికి మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గానూ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 7న రానున్నట్టు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు.

నేడు ఉపాధి హామీ ప్రజావేదిక సమావేశం

- ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-ఎడపల్లి

ఈ నెల 5న గురువారం ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ ప్రజావేదిక సమావేశాన్ని మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలపై సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన వేగం నరేందర్ (47) అనే వ్యక్తి అదృశ్యమైనట్టు ఆయన భార్య దేగాం అనిత ఎడపల్లి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగల్‌పాడ్ గ్రామానికి చెందిన దేగాం నరేందర్ అనే వ్యక్తి కనిపించడం లేదని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. నరేందర్ బోధన్ నందు ప్రైవేటు హాస్టల్‌లో దోబీ పనిచేస్తాడని, ప్రతిరోజూ ఉదయం వెళ్లి సాయంత్రం వరకు వచ్చేవాడని, అప్పుడప్పుడు రెండు మూడు రోజులకు ఒకసారి ఇంటికి వచ్చేవాడని, కానీ గత నెల 19న వెళ్లి ఇప్పటివరకు ఇంటికి రాలేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు పెట్‌సంగం విద్యార్థులు

నవతెలంగాణ-గాంధారి

జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 బాలుర విభాగంలో గాంధారి మండలంలోని పెట్‌సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగంలో 9వ తరగతి చదువుతున్న భూక్యా అర్జున్, 8వ తరగతి చదువుతున్న బస్సీ అర్జున్ ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార స్వామి తెలిపారు. నవంబర్ 7, 8, 9 తేదీల్లో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం, మాదాపూర్ గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన భూక్యా అర్జున్ అద్భుత క్రీడా ప్రదర్శన చేయడంతో ఆయనను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈనెల 10 నుంచి మహారాష్ట్రలోని అమరావతిలో జరిగే పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తాడని ఆయన వివరించారు. డిసెంబర్ 16 నుంచి మెదక్ జిల్లా చేగుంట మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14వాలీబాల్ క్రీడా పోటీల్లో బస్సీ అర్జున్ అద్భుత క్రీడా ప్రదర్శనతో ఆయనను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఇదే నెల 10 నుంచి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో జరిగే పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతం నుంచి జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో మంచి ప్రావీణ్యం కనబర్చాలని గ్రామస్తులు, యువజన నాయకులు, సీనియర్ క్రీడాకారులు కోరారు.


ఎంపికైన విద్యార్థులకు అభినందన

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి

నవతెలంగాణ-సదాశివనగర్

విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు, సమాజం నుంచి మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి సూచించారు. కామారెడ్డి సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో యాంటీ నార్కోటిక్ బ్యూరో రూపొందించిన గోడప్రతుల్ని ఆవిష్కరించి మాట్లాడారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. అందుకు అనుగుణంగా కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జూబ్లీహిల్స్ హైదరాబాద్‌లో జరిగిన యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు నిర్వహించిన సమావేశానికి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ.బి హాజరయ్యారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణి, ఉదయని, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

భారత రాజ్యాంగ దినోత్సవం


రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలోని భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాల్వంచ, పాల్వంచ మర్రి, భవానిపేట్, సింగరాయపల్లి, పోతారం గ్రామాల్లో రాజ్యాంగ ప్రచార ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నామని వివరించారు. రాజ్యాంగం హక్కులు, అమలుపై ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల, మండల స్థాయి జిల్లాలో అనేకమైన కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన వివరించారు. భవానీపేట్ జిల్లా పరిషత్ స్కూల్ భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో చదివించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఐండ్ల ప్రభాకర్, భవానీపేట్ తాజా మాజీ సర్పంచ్ మద్దెల రాజు, డీలర్ రాజు, రాజు, సున్నాల రాజు, సత్యగౌడ్, లింగస్వామి, గంగాధర్‌గౌడ్, బుదవ్వ అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో రాణించాలి

- ఎంఈవో విజయ్ కుమార్

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని శివరామ మందిర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత విలీన విద్యా కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఎంఈవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వం వికలాంగులకు అందించే పలు సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్యాల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వికలాంగ విద్యార్థులలో నిఘాడ ప్రతిభ దాగుంటుందని, వారి అభిరుచుల మేరకు ప్రత్యేక శిక్షణ పొంది అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు అందించారు. అనంతరం విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి, సంతోష్ కుమార్, ప్రత్యేక ఉపాధ్యాయులు నాగరాజు, రాజశేఖర్, మండల వికలాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో విజయ్‌కుమార్

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని పెట్‌సంగెం, మతుసంగెం, పోతాంగల్ కలాన్, పోతంగాల్ ఖుర్దు, గుడివెనుక తండా తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని వివిధ గ్రామాల్లో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, గాంధారి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంఘని బాబా, నాయకులు బామన్ సురేష్, కొల్లూరి సుభాష్ తదితరులున్నారు.

వికలాంగులు ధైర్యాన్ని కోల్పోవద్దు

- మండల విద్యాధికారి శ్రీహరి

నవతెలంగాణ-గాంధారి

వికలాంగులు ధైర్యాన్ని కోల్పోవద్దని మండల విద్యాధికారి శ్రీహరి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రం/విలీన విద్యా కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రవాణా భత్యం, సహాయ భత్యంతో పాటు వివిధ రకాలతో బాధపడుతున్న వికలాంగులకు ఉపకరణాలు అందించడంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతివారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపులకు పాల్గొనాలని తల్లిదండ్రులను కోరారు. వికలాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వం వికలాంగులకు అందించే పలు సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని జీవితంలో శిక్షణ పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. డాక్టర్ సారిక విద్యార్థులకు వ్యాయామ చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీహరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్, ప్రత్యేక ఉపాధ్యాయులు శీను, పెంటయ్య విజయ్, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రత్యేక విలీన ఉపాధ్యాయుడు సాయన్న, మండల వికలాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు ఎరువుల, విత్తనాల కష్టాలు


ఖాళీగా దర్శనమిస్తున్న ఎరువుల గోదాము

నవతెలంగాణ-పొతంగల్

మండలంలో రైతులకు సమయానికి ఎరువులు, విత్తనాలు లభించడం లేదు. ప్రస్తుతం వరి నాటుకు రైతులు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా ఇప్పటికే బోరుబావులు ఉన్న పలువురు రైతులు నారుమడులు సిద్ధం చేశారు. అయితే మండల కేంద్రంలోని సహకార సంఘం ఎరువులు లేక ఖాళీగా దర్శనమిస్తుంది. వ్యవసాయ అధికారులు చొరవతీసుకుని రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అట్లాగే ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకుని, నీటి నిర్వహణకు సహాయపడాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రానికి చెందిన మద్ది విశాల్‌రెడ్డి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని మగ్గిడిలో జరిగిన అండర్ 19 స్కూలు ఫెడరేషన్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచడంతో ఎంపికైనట్టు వారు వివరించారు. 10, 12 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాల్లో జరిగే రాష్ట్ర పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరవున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ బండారు సంజీవులు, మాజీ మండల ఉపాధ్యక్షులు మూదాం నర్సింలు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మేకల రాజు, పిడి బాలు, సీనియర్ క్రీడాకారులు మిద్దె స్వామి. పి.జగదీశ్వర్ అభినందించిన వారిలో ఉన్నారు.

జంతుశాస్త్రంలో డాక్టరేట్.. అభినందనీయం

- డాక్టర్ పుట్ల అనిల్ కుమార్‌కు అభినందించిన డీజీపీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన ట్రాన్స్‌కో విజిలెన్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఇటీవలే జంతు శాస్త్రంలో డాక్టరేట్‌ను రాజస్థాన్‌లోని మాధవ్ యూనివర్సిటీలో పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కానిస్టేబుల్‌గా ఉండి దేశంలోనే అత్యున్నత విద్య అయిన పిహెచ్‌డీని పూర్తి చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. ఉద్యోగిగా ఒకవైపు విధులను సక్రమంగా నిర్వహిస్తూనే అత్యున్నత విద్యను పొంది పోలీసు శాఖలో ఆదర్శంగా నిలిచిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్‌ను డిజిపి డాక్టర్ జితేందర్ అభినందించారు. ఈ సందర్భంగా ఐ.వి.ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ.. డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారని తెలిపారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావాల్సిన రక్తదాన శిబిరాలను నిర్వహించినట్టు వివరించారు. మూడు నెలలకోసారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న అనిల్‌కు అభినందనలు తెలియజేశారు.


అనిల్‌కుమార్‌ను అభినందిస్తున్న డీజీపీ జితేందర్

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొండాపూర్, మంబోజిపేట్, జల్దిపల్లి, రాంపూర్, మెంగారం, బోనాల్, లింగంపేట్ గ్రామాల్లోని 21 మంది లబ్దిదారులకు రూ.24 లక్షల 36 వేల విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం అందజేసినట్టు కాంగ్రెస్ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌తో కలిసి నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లమయ్య, కొలగారి రాజు, ఫుల్ సింగ్, గోపాల్, సుప్పల రాజు, అశోక్, సత్యం, నాగరాజు, నగేష్, జీవన్, చిలుక బాలకృష్ణ, ఆశన్నగారి కిషన్, జిలకరి రాములు, మెట్టు కిషన్, సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాస్ పరీక్షలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి నాస్ పరీక్షలు బుధవారం నిర్వహించినట్టు మండల విద్యాధికారి షౌకత్ అలీ తెలిపారు. బుధవారం ఆయన నాస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. గతంలో మూడు పర్యాయాలుగా నాస్ పరీక్షలు నిర్వహించామన్నారు. చివరిగా బుధవారం 3, 6, 9 తరగతులకు చెందిన విద్యార్థులను నిర్వహించామని తెలిపారు. ఆయన వెంట పరిశీలకులు సిబ్బంది ఉన్నారు.

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో సైబర్ జాగృత దివస్

నవతెలంగాణ-కామారెడ్డి

సైబర్ జాగృత దివస్ సందర్భంగా సైబర్ క్రైమ్‌పై జిల్లా గ్రంథాలయంలో అవగాహన కార్యక్రమాన్ని సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎల్ఎక్స్ మోసాలు, సమగ్ర కుటుంబ సర్వే సంబంధించిన సమాచారం అడిగినట్లు ఫోన్ చేసి మోసం చేయడం, ఏపీకే ఫైళ్లు, బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్, డిజిటల్ అరెస్టుల కుంభకోణాలు, ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు, డయల్ 1930 ప్రాముఖ్యత, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేలం, ఎరోడ్ మార్కెట్ కమిటీల సందర్శన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు తమ స్టడీ టూర్‌లో భాగంగా బుధవారం తమిళనాడులోని పసుపు మార్కెట్‌గా పేరు గాంచిన సేలం, ఎరోడ్ మార్కెట్ కమిటీలను సందర్శించారు. ఇక్కడ జరిగే మార్కెట్ కార్యకలాపాలు, ఇక్కడి మార్కెట్లను రైతులు వినియోగించుకునే తీరును ఆయా మార్కెట్ కమిటీల అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు అమ్ముకోవడానికి రెగ్యులేటెడ్ మార్కెట్‌లోకి తీసుకువచ్చి బిడ్డింగ్ చేసుకునే విధానం, గోదాముల్లో నిల్వ చేసుకునే పద్ధతులను అక్కడి మార్కెట్ కమిటీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, పాలకవర్గ సభ్యులు రొక్కం సంపత్, బనావత్ రాములు, కిష్టి చిన్న బాబన్న, జైడి శ్రీనివాస్, భూత్ పురం మహిపాల్, కొరిపెల్లి లింగారెడ్డి, లక్ష్మ రంజిత్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మెండోర


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మండల కేంద్రంలో ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలసి పాలాభిషేకం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. యువతకు ఉద్యోగాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహజ్యోతి కింద సబ్సిడీపై సిలెండర్ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ ఇలాంటి ఎన్నో పథకాలు అమలుచేసిందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా చిన్నదొడ్డి ప్రవీణ్

నవతెలంగాణ-నవీపేట్



మండల యూత్ కాంగ్రెస్ ఓటింగ్ ప్రక్రియను ఆన్లైన్ లో బుధవారం నిర్వహించగా కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడిగా చిన్నదొడ్డి ప్రవీణ్ గెలుపొందారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికై ఆరుగురు పోటీ పడగా అత్యధిక ఓట్లు ప్రవీణ్ 607 సాధించడంతో మండల అధ్యక్షుడిగా, మోహన్ 462 ఓట్లు రాగా మండల ఉపాధ్యక్షుడిగా, మిగతా ముగ్గురిని మండల కార్యదర్శిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి యువతను పార్టీకి మరింత చేరువ చేస్తానని అన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో బుధవారం స్థానిక పూసవర్ల సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేసినందుకు సంఘ పెద్దలు అవాల శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' సభ్యులు, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక సంఘ సభ్యులు పోశెట్టి, సాయికృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బొల్లి సన్నీ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నిషిత గ్రూప్ ఇండస్ట్రీ ఛైర్మన్, బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్ తనవంతు సాయంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5వేలు అందజేయగా బుధవారం గ్రామపరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ థామస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అట్టి డబ్బులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

బషీరాబాద్‌లో ప్రజాపాలన విజయోత్సవాలు


కేక్‌కట్‌చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


మండలంలోని బషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రజాపాలన విజయవత్సవాలను కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం పడిగేల ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి మాట తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల మురళి, నాయకులు వెన్నెల దేవేందర్, సంజీవ్, గణేష్, కస్తూరి శీను, నరేష్, ముఖేష్, దినేష్, సాగర్, రాకేష్, నారాయణ, సంపత్, భూమేశ్వర్, సుమన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు

నవతెలంగాణ-ముప్కాల్

ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, నల్లూర్, రెంజర్ల, నాగంపేట్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి, కిసాన్ ఖేత్ అధ్యక్షుడు బద్దం సాగర్, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్కు రాజేశ్వర్, ఏట్టెం మహేష్, రాజ్ కుమార్, మేడిపల్లి ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

ట్రాన్స్‌కో ఎస్ఈని కలిసిన జిల్లా టీజీఎస్పిఈఏ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-మోపాల్

ఇటీవల కొత్తగా ఎన్నికైన టీజీఎస్పిఈఏ నిజామాబాద్ కమిటీ ట్రాన్స్కో ఎస్ఈని నరసింహారావుని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో రాజేందర్ మల్లికార్జున్, ఎస్.లింబాద్రి, మహేష్, రెంజర్ల బాలేష్, ట్రాన్స్కో డిస్కం మెంబర్స్ పాల్గొన్నారు.

10న ఉచితంగా 'కృత్రిమ కాళ్లు' శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 10వ రోటరీ కృత్రిమ అవయవ కేంద్రం జిల్లా కేంద్రంలోని బర్కత్ పురాలో నిర్వహించనున్నట్టు రోటరీ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యాక్సిడెంట్లో కాళు కోల్పోయిన వాళ్ల ఇట్టి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శిబిరానికి వచ్చిన వారి కాళ్ళ కొలతలు తీసుకొని పంపిస్తామని చెప్పారు. వారం తర్వాత వారికి సరిపడా జైపూర్ ఫూట్ ద్వారా కృత్రిమంగా తయారుచేసిన కాళ్ళను బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. వికలాంగుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు రోటరీ కార్యవర్గ సభ్యులు వికలాంగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీచేసి వికలాంగులను సన్మానించారు. దివ్యాంగులని బాధపడకూడదని అనుకున్న లక్ష్యంపై శ్రద్ధపెట్టి కృషిచేస్తే సాధించలేనిది ఏదీ లేదన్నారు. కృత్రిమ కాళ్ళ రిజిస్ట్రేషన్ వివరాలకోసం 9010005000 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా డిచ్‌పల్లి

- తెలంగాణపై ప్రధాని మోదీ నిర్లక్ష్యం
- రుణమాఫీ, బోనస్ ఒక చరిత్ర
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లాలోనే డిచ్‌పల్లి ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాడుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణపై నిర్లక్ష్యం చేస్తున్నారని, రుణమాఫీ, బోనస్ దేశంలోనే ఒక చరిత్ర సృష్టించిందని. కాంగ్రెస్ ఏడాది పాలనలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్ దేశంలో ఒక చరిత్ర అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ప్రజా పాలనలో రైతులు పండగ చేసుకుంటుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్. భూపతి రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని గ్రంథాలయానికి ఇచ్చిన సామాగ్రిని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఏడాది కాలంలో రుణమాఫీ, బోనస్, 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం పథకం ద్వారా సాగునీరు రాలేదన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో నిరంతరం ఉచిత విద్యుత్తు ఇవ్వడంతో అధిక ధాన్యం పండిందన్నారు. ప్రాణహిత చేవేళ్ల పథకం 20, 21 ప్యాకేజీ ద్వారా రెండేళ్లలో నియోజకవర్గానికి సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల రాబోతుందని, తద్వారా జిల్లాలో డిచ్పల్లి ఎడ్యుకేషన్ హబ్ మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుద్దపల్లి గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు, రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని, గ్రామంలో అర్హులైన పేదలకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ శ్రేణులకు సూచించారు. దేశంలో 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి రైతు రుణమాఫీ పండించిన పంటకు బోనసిచ్చిన దాఖలాలు లేవని


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

రాష్ట్రంలో అవి అమలు చేస్తే గగ్గోలు పెట్టడం వారికే చెల్లిందన్నారు. వరద నష్ట పరిహారం, రాష్ట్ర విభజన బిల్లు అమలు చేయకుండా ప్రధాని మోదీ తెలంగాణపై నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. సుద్దపల్లి గ్రంథాలయంలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 13 మంది విద్యార్థుల్ని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. గ్రంథాలయంలో వైఫై, తాగునీరు అందిస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు అందజేయగా దానిపై స్పందిస్తూ వచ్చే నాలుగేళ్లలో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. త్వరలోనే డిజిటల్ కార్డులు అందజేస్తామని దాంతోనే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ కానీ రైతులకు సైతం రుణమాఫీ అవుతుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, నర్సయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, మోత్కురి నవీన్ గౌడ్, నాయకులు డాక్టర్ శాదుల్లా, డాక్టర్ జాహుర్, ధర్మాగౌడ్, వాసు బాబు, శ్యాంసన్, సుబ్బయ్య, ఎల్లయ్య, సొసైటీ ఛైర్మన్లు చింత శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, గంగారెడ్డి, వైస్ చైర్మన్ గంగారాం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గుండా పావరాజ్, ప్రధాన కార్యదర్శి రమణాచారి,దుంపటి భూమయ్య, ఎంబడి సుబ్బయ్య, చిన్న నడిపి లింగయ్య, వినోద్ రెడ్డి,రేపల్లి గంగాధర్, పానుగంటి ఎల్లయ్య, సురేందర్ గౌడ్, వాల్గోట్ సాగర్, పిల్లి శ్రీనివాస్, నందగిరి దత్తు, రాజన్న, సాయికుమార్, రమేష్, ఒడ్డెన్న, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)

నిజామాబాద్ బస్ డిపో ముందు ధర్నా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ఆర్మూర్

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో-1 ముందు ధర్నా నిర్వహించి, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్త్రీలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమన్నారు. ప్రయాణికుల రద్దీ పెరుగుతూ ఉంటే, ప్రభుత్వం బస్సుల సంఖ్య తగ్గిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాపితంగా ఇటీవల 3 వేల బస్సులు తగ్గించడం ప్రభుత్వ కుట్రపూరిత చర్యగా భావిస్తున్నామన్నారు. బస్ స్టేషన్లల్లో స్వచ్ఛమైన తాగునీరు, మలమూత్రశాలలు లేవని, పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి



నిజామాబాద్ సిటీ : ధర్నా చేస్తున్న నాయకులు

ప్రయాణికుల రద్దీనీ దృష్టిలో పెట్టుకొని, బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న సహాయ కార్యదర్శి సాయన్న నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు కే.గంగాధర్, డి.రాజేశ్వర్, డి.కిషన్, బి.మురళి పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సంధ్యారాణి పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్ పీ.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా వివిధ ప్రజా సంఘాల నాయకులు మోహన్, సాయి రెడ్డి, అమూల్య, లలిత, గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ :రద్దు చేసిన 3వేల బస్సులను పునరుద్ధించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంథా) డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయమన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3000 బస్సులను రద్దు చేసింది. వాటిని వెంటనే పునరుద్ధించాలని తెలిపారు. సెమీ డీలక్స్ బస్సులను పెంచుతూ, వందలాది ఎక్స్ప్రెస్ బస్సులను తగ్గించడం సరైన విధానం కాదన్నారు. కావున ఎక్స్ప్రెస్ బస్సులను కూడా పెంచాలని కోరుతున్నాం. ప్రతి గ్రామానికి బస్సు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ నాయకులు ఎం.ముత్తన్న మాట్లాడారు.ఈ కార్యక్రమంలో, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల కార్యదర్శి బి.కిషన్, ఏర్గట్ల, మోర్తాడ్ మండలాల సంయుక్త కార్యదర్శి జి.కిషన్, భీంగల్ మండల కార్యదర్శి కె.రాజేశ్వర్, ఆర్మూర్ సబ్ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎం.నరేందర్, మండల నాయకులు ఇస్తా రమేష్, వేల్పూర్ మండల నాయకులు జి.అరవింద్, టియుసిఐ నాయకులు, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రవి, జిల్లా నాయకుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బేస్ బాల్ జట్టును ప్రథమ స్థానంలో నిలపాలి

- గురుకుల ప్రిన్సిపల్ తీగుళ్ళ నళిని

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లా బేస్ బాల్ జట్టును ప్రథమ స్థానంలో నిలపే విధంగా క్రీడాకారులు కృషి చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ తీగుళ్ళ నళిని పేర్కొన్నారు. బుధవారం మండలం లోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడామైదానంలో నిజామాబాద్ జిల్లా సీనియర్ మహిళల బేస్ బాల్ జట్టు ఎంపికను ప్రిన్సిపల్ తీగుళ్ళ నళిని ప్రారంభించినట్లు జిల్లా బెస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నళిని మాట్లాడుతూ రాష్ట్ర పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానం వచ్చే విధంగా కలిసికట్టుగా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 06 వరకు శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేసి ఈనెల 7 నుండి 9 వరకు జరిగే రాష్ట్ర బేస్ బాల్ మహిళల ఛాంపియన్ షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు జోష్న, శ్రీలత, కోచ్ మౌనిక పాల్గొన్నారు.

దివ్యాంగ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భీంగల్ రూరల్


బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

భీంగల్ లోని జెడ్పిహెచ్ఎస్ భీమ్గల్ హైస్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఎంఈఓ డి స్వామి అందజేశారు. కార్యక్రమంలో ఐఆర్పీలు జలంధర్ కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు పిపిఆర్ వ్యాక్సినేషన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని నారాయణపేట గ్రామంలో గొర్రె మేకలకు పిపిఆర్ వాక్సినేషన్ చేసినట్లు మండల పశు వైద్యాధికారి ఆశ్రిత బుధవారం తెలిపారు. గ్రామంలోని 545 గొర్రెలకు, 39 మేకలకు పిపిఆర్ వ్యాక్సినేషన్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల జూనియర్ పశువైద్యాధికారి శశికళ, పశువైద్య సిబ్బంది గొర్రె మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి : పీడీఎస్‌యు

నవతెలంగాణ-ఆర్మూర్

వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా బ్యాన్ చేయాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థ హాస్టల్స్‌లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి విద్యార్థులకునాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. ప్రిన్స్, నాయకులు రాహుల్, రవీందర్, అక్షయ్, ఆకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి ఆరు నెలల జైలు శిక్ష

- చెక్‌బౌన్స్‌కేసులో..

నవతెలంగాణ-ఆర్మూర్

చెక్ బౌన్స్ కేసులో మహిళకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ పట్టణ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మంగళవారం తీర్పు వెల్లడించారు. 2022 సంవత్సరానికి సంబంధించిన చెక్ బౌన్స్ కేసులో మహిళకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించారు. కేసుకు సంబంధించి చెల్లించాల్సిన సొమ్ము కట్టని యెడల మరో పది హేను రోజులు జైలు శిక్ష ఉంటుందని తీర్పునిచ్చారు.

ఏపీఎం ప్రసాద్‌రావ్‌కు సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

'75వ భారత రాజ్యాంగ దినోత్సవం' పురస్కరించుకుని 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' ఆధ్వర్యంలో బుధవారం ముప్కాల్ ఏపీఎం ప్రసాద్ రావ్ తో పాటు ఐకేపీ 'మహిళ స్త్రీ శక్తి సమాఖ్య' కార్యాలయ సిబ్బందిని తమ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. 2023-24 సంవత్సర కాలంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపడంలో కృషి చేసిన ఏపీఎం ప్రసాద్ రావ్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో 'ముప్కాల్ గ్రామపరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ థామస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

ఓపెన్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

- ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ పసుపుల సాయన్న

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

2024- 25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఓపెన్ ప్రవేశాల కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ పసుపుల సాయన్న బుధవారం ప్రకటనలో తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరానికి 10వ తరగతి ఓపెన్, ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందుటకు స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్‌కు చివరి అవకాశం ఈనెల 2వ తేదీ నుండి 11వ వరకు అవకాశం కల్పిస్తూ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇదే చివరి అవకాశంగా భావించి అభ్యాసకులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9000358082 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ప్రథమ చికిత్స మాత్రమే చేస్తున్నాం

- పీఎంపీ అసోసియేషన్ సభ్యులు


వినతిపత్రం అందజేస్తున్న పీఎంపీలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అన్ని పల్లెల్లోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రథమ చికిత్స మాత్రమే చేస్తున్నామని పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జిల్లా అధ్యక్షులు పులగం మోహన్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు అధికారి రాజశ్రీ కి పిఎంపి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జిల్లా అధ్యక్షులు పులగం మోహన్ మాట్లాడుతూ టీఎంసీఎస్ వాళ్ళు వచ్చి ఆర్ఎంపీ, పీఎంపీ లకు భయభ్రాంతులను గురిచేసి ప్రథమ చికిత్స చెయ్యరాదని చెప్పి కంప్లైంట్ చేస్తున్నారని అన్నారు. పిఎంపి లు పరిధికి మించి వైద్యం అందించినవారిపై, మా అసోసియేషన్‌తో చెప్పిన వినని వారికి ఎలాంటి చర్యలు తీసుకున్న అందుకు పూర్తి సహకరం అందిస్తామని తెలిపారు. పిఎంపి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు వర్మ, కోశాధికారి పోషద్రి, ఆర్గనైజ్ కార్యదర్శి జితేందర్ కూనే, రాములు, సత్యనారాయణ, హనుమండ్లు, అయూబ్, ఆస్వాక్ అలి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రగ్బీ ఆటకు ఎంపికైన శ్రీ భాషిత విద్యార్థి


రగ్బీకి ఎంపికైన క్రీడాకారున్ని అభినందిస్తున్న కరస్పాండెంట్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో ఏడవ తరగతి చెందిన టి.సాత్విక్ శనివారం మహబూబ్ నగర్‌లో జరిగిన 68వ ఎస్‌జిఎఫ్ఐ జాతీయస్థాయి అండర్ 14 రగ్బి ఆటలో జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు చదువులో భాగమని, అంతేకాకుండా ఆటల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారు అని అన్నారు. జాతీయస్థాయిలో ఎంపికైన విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిఈటీ పాల్గొన్నారు.

వాలీబాల్లో సత్తా చాటిన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ ఉన్నత పాఠశాల హాస్టల్ విద్యార్థులకు రెండు రోజుల క్రితం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు రెండు రోజులు పాటు క్రీడా పోటీలు బోధన్‌లో నిర్వహించారు. ఇందులో బాల్కొండ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యాస విద్యార్థి నెట్ బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అండర్ 17 ఎస్జీఎఫ్‌లో అభ్యాస హై స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి జి.యశ్వంత్ కుమార్ నేట్ బాల్ లో రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయ స్థాయికి ఎంపికైనందున స్కూల్ కరస్పాండెంట్ చెన్న అన్నపూర్ణ, ఇన్చార్జ్ మాధవి, పిఈటి ఆకుల నాగరాజు విద్యార్థిని అభినందించారు. నవంబర్ 23 నుండి 25 వరకు మహబూబాబాద్ కె.సముద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడల్లో విజయం సాధించి నేషనల్ లెవెల్ నెట్ బాల్ క్రీడా కు ఎంపిక అయ్యారని తెలిపారు. నేషనల్ లెవెల్ పంజాబ్‌లోని లుధియానాలో ఈనెల 12 నుండి 18 వరకు జరిగే క్రీడలకు హాజరవుతున్నట్లు కరస్పాండెంట్ తెలిపారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా కార్తీక్





- రెంజల్ మండలాధ్యక్షుడిగా గైని కిరణ్

నవతెలంగాణ-రెంజల్

బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా రెంజల్ మండలం బోర్గం గ్రామ యువకుడు కార్తిక్ యాదవ్, ంంజల్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గైని కిరణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో యువకులు గురుతర బాధ్యతను అప్పగించారని, ఎల్లవేళలా యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు స్పష్టం చేశారు. బోధన్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవులు రెంజల్ మండలానికి రావడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు.

సేపక్ తక్రా పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానం

- బాలుర జట్టు తృతీయ స్థానం

నవతెలంగాణ-గాంధారి

రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు కామారెడ్డి జిల్లాలోని బాయ్స్ హైస్కూల్లో ఈ నెల 1 నుంచి 3 వరకు నిర్వహించగా.. ఈ పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించింది. బాలుర జట్టు తృతీయ స్థానం సాధించింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సెపక్ తక్ర బాలబాలికల జట్టుకు శిక్షణ నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అనుమతితో నవంబర్ 21 నుంచి 30 వరకు గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాలలో కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. గౌరారం కలాన్ వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం 10 రోజుల పాటు కోచింగ్ క్యాంప్ తీసుకున్నారు. ఈ కోచింగ్ క్యాంపు ద్వారా మంచి ఫలితం రావడంతో శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు సత్యంను అభినందించారు. బాలికల జట్టులో జాతీయ స్థాయికి లాస్యశ్రీ, రిషిత, భవ్యశ్రీ ఎంపికయ్యారని తెలిపారు. బాలుర జట్టులో జాతీయ స్థాయికి రఘునాథ్, నిరంజన్ ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

జీపీ కార్మికులపై వేధింపులు ఆపాలి

- బకాయి వేతనాలు చెల్లించాలి
- తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు అధికంగా పెరిగాయని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీవో శర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక పనిభారం, అధిక సమయం పనికి వెచ్చించడం, కార్మికుల కుటుంబాలలో ఏదైనా మంచి చెడులు జరిగితే సెలవులు ఇవ్వకపోవడం, హాజరు పట్టికలలో తక్కువగా హాజరైనట్లు చూపించి, ఇచ్చే కొద్దిపాటి వేతనాలలో కోతలు విధించటం వంటి అనేక వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తున్న కార్మికులపైన ఈ రకంగా వేధించటం సరైంది కాదని ఆయన అన్నారు. ఇలాంటి వేధింపులు మానుకోకపోతే తగిన పోరాటాలకు కార్మికులు సిద్ధపడాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా ఐదు నెలలకు పైగా ఇవ్వటం లేదని ఇలాంటి పరిస్థితులలో ఏం తిని తమ కుటుంబాలు బతకాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు కిందిస్థాయి కార్మికుల పట్ల సానుభూతితో వ్యవహరించి, కార్మికులతో పనులు చేయించుకోవాలి తప్ప, ఇబ్బందులకు గురిచేస్తే సిఐటీయు సంఘం కార్మికులతో తగిన పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. సీఐటీయూ సంఘం నిర్వంచే పోరాటాలకు అన్ని వర్గాల నుండి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మమ్మ, పోశెట్టి, పద్మక్క, గంగాధర్, రాజేష్, దొంగల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో లింగంపేట్ హావా





యూత్ కాంగ్రెస్‌కు ఎన్నికైన పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలను బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఇందులో భాగంగానే యూత్ కాంగ్రెస్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మమ్మద్ సాజీద్ 1660 ఓట్లతో ఎన్నికయ్యారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా లింగంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ కాసిప్ 289 ఓట్లతో గెలుపొందారు. లింగంపేట్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా అబ్దుల్ కయ్యుం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా యూత్ కాంగ్రెస్‌లో లింగంపేట పట్టణానికి చెందిన ఇద్దరికి చోటు లభించడంతో కాంగ్రెస్ నాయకులు, మండల ప్రజలు, పార్టీ శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికైన వారు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసినందుకే ఆన్‌లైన్‌లో ఓట్లు వేసి గెలిపించారిని, తమకు ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

బావి చుట్టూ మొక్కలు పెంచాలి

- డిఆర్డిఏ పిడి సురేందర్
- నాగన్నగారి మెట్ల బావి సందర్శన

నవతెలంగాణ-లింగంపేట్

బావి చుట్టూ మొక్కలు పెంచాలని డిఆర్డిఏ పిడి సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నాగన్నగారి మెట్ల బావిని డిఆర్‌డిఏ పిడి మండల ప్రత్యేక అధికారి సురేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా మెట్ల బావి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మెట్ల బావి చుట్టూ మొక్కలు పెంచాలన్నారు. మొక్కలకు నీరు అందించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మలహరి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కప్ విజయవంతం చేయాలి

- ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే సీఎం కప్‌ను విజయవంతం చేయాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్ విద్యార్థిని విద్యార్థులు విజయవంతం అయ్యేలా చూడాలని జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రహీముద్దీన్, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి, మండల పంచాయతీ అధికారిణి సవితారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని బైక్ ఢీకొని ఫిజికల్ ఉపాధ్యాయుడు మృతి



నవతెలంగాణ-పిట్లం

గుర్తు తెలియని బైక్ ఢీకొట్టడంతో ఫిజికల్ ఉపాధ్యాయుడు మృతిచెందాడు. ఈ ఘటన తిమ్మానగర్ తండాలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు కథనం మేరకు.. మండలంలోని మార్దండ గ్రామానికి చెందిన వడగామా మల్లయ్య (31) పెద్దకొడప్‌గల్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా మంగళవారం సాయంత్రం తన విధులను ముగించుకొని ఆరున్నర గంటలకు తిరిగి తన స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో తిమ్మానగర్ తాండా దగ్గర గుర్తుతెలియని వాహనం అతని బైక్‌ను ఢీకొనడంతో మల్లయ్య రోడ్డు మీద పడటంతో తలకు, ఛాతికి బలమైన గాయాలయ్యాయి. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తండ్రి వడగామ విట్టల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫీజు రియింబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర చేస్తుందని బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నీల నాగరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు వేలాదిమంది విద్యార్థులతో మరో ఉద్యమం చేపట్టక తప్పదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.5000 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా ఎత్తివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ, గురుకుల, కస్తూర్బా సంక్షేమ హాస్టళ్లలో 1200 మంది విద్యార్థులు కల్తీ భోజనం తిని అస్వస్థతకు గురయ్యారని, అందులో సుమారు 40 మంది విద్యార్థులు చనిపోయిన ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఎస్.దయాకర్, ప్రవీణ్, నిరంజన్, యోగేష్, సచిన్, బాలరాజ్, రాజేందర్, శ్రీధర్, మోహన్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్ తెలిపారు. ఈ పాఠశాలలో 365 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 40 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు ఆప్తమాలజిస్ట్ శ్రీకాంత్ గుర్తించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులందరికీ త్వరలోనే కంటి అద్దాలను అందజేయనున్నట్లు సూర్య ఆరోగ్య సంస్థ కార్యనిర్వాహణ అధికారి రాజేంద్ర కుమార్ విక్రమ్ తెలియజేశారు. ఈ శిబిరంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, సంస్థ ప్రతినిధి రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ క్రైమ్స్, షీటీం అధికారులు, సిబ్బంది బుధవారం సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ గంగాశంకర్, బోధన్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ బాబు, నిజామాబాద్ షీ టీమ్ ఇన్చార్జి స్రవంతి, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణరెడ్డి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వివరించారు. ప్రస్తుత రోజుల్లో బాలికలపై మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై తెలిపారు. మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే గొలుసు దొంగతనాలు అధిక మొత్తంలో జరుగుతున్నందున పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు సిబ్బందిబాలికలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మెండోర

మండల కేంద్రంలో మంగళవారం అగ్ని ప్రమాదంలో ఇండ్లు కాలిపోయిన బాధిత కుటుంబాలను బుధవారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద ఒక్కో కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబీకులను ఓదార్చి రానున్న రోజుల్లో నూతన గృహ నిర్మాణాల కోసం ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద మొదటి విడతలో 5 లక్షల రూపాయల మంజూరు లేదా డబుల్ బెడ్ రూంలలో నుండి ఒక్కో ఇల్లు బాధితుల కోరుకున్నట్టుగా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

8న తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ రెప్రి పరీక్ష

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో హైదరాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు రాష్ట్రస్థాయి ఎరిఫ్రి పరీక్ష నిర్వహిస్తున్నట్టు కబడ్డీ అసోసియేషన్ బోర్డు కన్వీనర్ బి.అనిల్ కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 8న ఆదివారం గవర్నమెంట్ మోడల్ అలియా స్కూల్, గన్ ఫౌండ్రీ ఎదురుగా గల ఎల్బి స్టేడియం నందు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు పేర్లను 9399927005, 95505777046 ఈ నంబర్లకు నమోదు చేసుకోవాలని తెలిపారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన ప్రభుత్వ స్థలాన్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఆచన్‌పల్లి శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి అనువుగా ఉన్నట్లు అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. 20 గుంటల భూమిని సబ్ స్టేషన్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట ట్రాన్స్ కో డీఈ ముక్తార్, తహసీల్దార్ విట్టల్, కౌన్సిలర్‌లు తూము శరత్‌రెడ్డి, నాయకులు గంగాశంకర్, నాగేశ్వర్‌రావు, పులి శ్రీనివాస్, ఇంద్రకరణ్ కార్యకర్తలున్నారు.

ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పని కల్పించాలి

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతి

నవతెలంగాణ-ఎడపల్లి

ఉపాధి హామీ కూలీలకు చేతినిండా పనులు కల్పించాలని కోరుతూ ఉపాధి హామీ కోఆర్డినేటర్ సరిదాస్, నాయకులు రవి, సున్నపు ఒడ్డెన్న ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధి హామీ పనులు లేక కూలీలు ఇంటి వద్ద ఉంటున్నందున పూట గడవటం కష్టంగా ఉందని వారు పేర్కొన్నారు. సుమారు రెండు నెలల నుంచి ఉపాధి కూలీలకు పని లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు వారు గుర్తుచేశారు. ఉపాధి హామీ కూలీలకు కుటుంబ పోషణ భారంగా మారిందని ఉపాధి హామీ పనుల ద్వారా మరుగుదొడ్లు లేనివారికి మరుగుదొడ్లు కట్టించి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.

7న ఆటో, క్యాబ్‌డ్రైవర్ల సమస్యలపై బంద్‌కు సహకరించాలి

- పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-రెంజల్

ఆటో, కార్, క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై ఈనెల 7న నిర్వహించ తలపెట్టిన బంద్‌కు సంబంధించిన పోస్టర్లను మండలంలోని నీలా గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) యూనియన్ బోధన్ డివిజన్ నాయకులు ఎండి ఇర్షాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామని ప్రకటించినట్టు తెలిపారు. కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించినా.. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. యాక్సిడెంట్ బీమాను పది లక్షల రూపాయలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కే నసీర్, ఎల్.గంగాధర్, మక్కన్న, ఆటో డ్రైవర్లు వర్షిత్ ఉద్దీన్, బండారి సైదులు, సర్పరాజ్, హైమద్, గంగాధర్ పాల్గొన్నారు.

8వ ఫెడరేషన్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు శశిధర్ ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కర్నాటకలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణ పురుషుల జట్టుకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారుడు శశిధర్ ఎంపికైనట్లు నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్ తెలిపారు. ఈనెల 6 నుండి 8 వరకు కర్నాటక రాష్ట్రంలోని కుశల్ నగర్, కొడుగు జిల్లాలో జరిగే 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కోసం ఎంపికైన తెలంగాణ పురుషుల జట్టుకు తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో సన్నద్ధత శిబిరాన్ని ఈనెల 1 నుండి 4 వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్‌లో నిర్వహించారు. తుది జట్టులో నిజామాబాద్ జిల్లా సీనియర్ క్రీడాకారుడు శశిధర్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ రెసిడెన్షియన్స్ స్కూల్ డిస్టిక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఎన్నిక



నవతెలంగాణ-భిక్కనూర్

గత సెప్టెంబర్ నెలలో జరిగిన మండల యూత్ కాంగ్రెస్ ఎలక్షన్‌లో భిక్కనూర్ యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకటేష్ విజయం సాధించారు. విజయం సాధించిన అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన మహమ్మద్ అలీ షబ్బీర్, ఇలియాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఉమ్మడి జిల్లా ఎస్‌జిఎఫ్ వాలీబాల్ ఎంపికలు

నవతెలంగాణ- ఆర్మూర్

ఉమ్మడి జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్ 19 వాలీబాల్ బాల బాలికలకు ఎంపికలు మండలంలోని మగ్గిడి పాఠశాలలో బుధవారం నిర్వహించినట్టు పాఠశాల పి డి మధు తెలిపారు. దీంట్లో సుమారు 60 మంది బాలురు 25 మంది బాలికలు వివిధ జూనియర్ కాలేజీల తరపున పాల్గొన్నారు. ఇందులోనుండి 12 మంది బాలికలు 12 మంది బాలురని సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. వీరు ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 19 ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు హరిత, జిల్లా కబడ్డీ సెక్రెటరీ గంగారెడ్డి, రాజ్ కుమార్, పిఈటి లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ బట్టు కృష్ణారెడ్డి నిజామాబాద్ రూరల్ మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. విధులు నిర్వహిస్తూనే.. సంఘసేవ చేస్తు దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తనకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉద్యోగి అవార్డును మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామ చంద్రన్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య వర్మ డైరెక్టర్ శైలజ చేతుల మీదుగా సన్మానం, ఉత్తమ ఉద్యోగి అవార్డును అందజేసినట్టు ఆయన తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రవీంద్ర భారతి-హైదరాబాద్‌లో అవార్డు అందుకున్నారు. దీంతో తన ఉద్యోగ భాధ్యత మరింత పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు

ఐఐటి మెగా ఒలంపియాడ్‌లో నలందకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో నవంబర్ నెలలో ఐఐటీ మెగా ఒలంపియాడ్ ఈ - అభ్యాస్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు రాష్ట్ర స్థాయి పరీక్షలు నిర్వహించినట్టు పాఠశాల యజమాన్యం బుధవారం తెలిపారు. పరీక్షలో మెదటి మూడు రాష్ట్రస్థాయి ర్యాంకులు, పాఠశాల విద్యార్థుల సాధించినట్టు 9వ తరగతి విద్యార్థులు సహస్ర, అభ్యనాజ్, మాన్విత.8వ తరగతి విద్యార్థులు స్ఫూర్తి, శ్రీ హార్షిని, సాయికృప, 7వ తరగతి విద్యార్థులు హృదయ శ్రీ, ఆరాధ్య, సాత్విక్ గౌడ్, 6వ తరగతి విద్యార్థులు ప్రీతిరెడ్డి, అక్షయ, ఉమాదేవి, 5వ తరగతి విద్యార్థులు రిషిక, విలక్షణ, సుదీక్ష, 4వ తరగతి విద్యార్థులు మాధవ సాయి, శ్రీనిష్, రక్షిత్ రెడ్డి ర్యాంకులు సాధించినట్టు తెలిపారు. వీరందరికి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రసాద్, కరస్పాండెంట్ సాగర్, ప్రిన్సిపాల్ విద్యార్థులకు వారి తల్లి దండ్రుల సమక్షంలో సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో సబ్జెక్టు ఇంచార్జులు, ఉపాధ్యాయులు సతీష్, సందీప్, శ్వేత, నిఖిల, రాజశ్రీ పాల్గొన్నారు.

నేరాలపై అవగాహన

నవతెలంగాణ-ముప్కాల్

'సైబర్ జాగ్రత్త దివస్' సందర్భంగా ముప్కాల్ కేజీబీవీ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించినట్లు ఎస్సో జి.వినోద తెలిపారు. ముప్కాల్ ఏఎస్సై గంగారం సైబర్‌నేరాలు ఎలా జరుగుతాయో.. వాటి బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా ఉండాలో విద్యార్థులకు వివరించారు. సైబర్ వారియర్ కానిస్టేబుల్ సాగర్, కానిస్టేబుల్స్ లోకేష్, మహిళా కానిస్టేబుల్స్ కావేరి, సౌమ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

నవతెలంగాణ-ముప్కాల్

జిల్లా బాలికల (క్రీడాకారుల) జట్టుకు ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య బుధవారం రూ.20 వేల రూపాయల విలువ గల 15మంది క్రీడాకారులకు దుస్తులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు కొమ్ముల నర్సయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.